# Department of Physiology, AIIMS Bibinagar conducts CME and Workshop on Neurophysiology on its 3rd foundation day

## పరిశోధనలు ముమ్మరం చేయాలి: డైరెక్టర్



బీబీనగర్ ఎయిమ్స్‌లో నిర్వహించిన కార్యశాలలో పాల్గొన్న డైరెక్టర్ భాటియా, తదితరులు

బీబీనగర్, న్యూస్‌టుడే: కాలానుగుణంగా వ్యాపించే వ్యాధుల నివారణ మార్గాలపై పరిశోధనలు ముమ్మరం చేయాలని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. ఫిజియోలజీ 3వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో ఈ విభాగం ఆధ్వర్యంలో 'ఇంటర్‌ప్రిటేషన్ ఇన్ హెల్త్ అండ్ డీసీస్' పై నిర్వహించిన ఒక్క రోజు కార్యశాలలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 30 మంది వైద్యులు, పరిశోధకులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా కార్యశాలలో పాల్గొని వ్యాధుల నివారణకు చేపడుతున్న పరిశోధనలపై వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఆసుపత్రి వైద్య పర్యవేక్షకుడు నీరజ్ అగర్వాల్, డీన్ రాహుల్‌నారంగ్, డాక్టర్ నితిన్ అశోక్‌జాన్, మాధురి, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైకియాట్రిక్ రాంచీ అసోసియేట్ ప్రొఫెసర్ నిషాంత్ గోయల్, ఎయిమ్స్ సైకియాట్రిక్ సాయికృష్ణ, పరిశోధన విభాగం డీన్ సంగీత సంపత్, శ్యామల, కల్పన, తదితరులు పాల్గొన్నారు.